# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 03 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06


## ప్రజలకు నాణ్యమైన వసతి, రుచికరమైన భోజనం అందించాలి

### నల్లగొండలో హోటల్ ప్రారంభించిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలో అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన శ్రీ వెంకట రమణ గ్రాండ్ హోటల్‌ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పర్యాటకులు,స్థానిక ప్రజలకు నాణ్యమైన వసతి, రుచికరమైన భోజనం అందించే ఇలాంటి ఆధునిక హోటళ్లు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు.అత్యాధునిక సదుపాయాలతో హోటల్‌ను ఏర్పాటు చేసిన మేనేజ్‌మెంట్ బృందం,నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ హోటల్ వ్యాపారపరంగా విజయవంతమై, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ అధికారులు బాధ్యతతో పనిచేయాలి

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వ అధికారులు మరింత బాధ్యతతో పనిచేసి ప్రజాప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాలని, ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేయడానికి ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని వివరించారు. గురువారం పట్టణంలోని విద్యానగర్ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే వారు మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఇల్లు కట్టుకునే వారు మున్సిపాలిటికి సమర్పించిన ప్లాన్ ప్రకారమే ఇల్లు కట్టుకునే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. వార్డు ఆఫీసర్లకు బాధ్యతలను అప్పగించాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్లాన్‌లో లేని విధంగా మూడు, నాలుగు అంతస్తులు నిర్మాణం చేసిన తరువాత నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. నిర్మాణం చేయకముందే గృహ యజమానికి తెలియజేయాలన్నారు. మున్సిపాలిటి ఆదాయం పెంచుకోవాలని, ప్రాపర్టీ టాక్స్‌లను వసూలు చేయాలని, మున్సిపాలిటిలో ఖాళీగా ఉన్న దుకాణాలకు వేలం పాట పెట్టి కిరాయికి ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఏ సెక్రటరీని ఇటీవల కలిసి సూర్యాపేట మున్సిపాలిటిలో చేయవలసిన అభివృద్ధి పనులపై చర్చించానని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటి అభివృద్ధికి కావలసిన నిధుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియోజక వర్గంలోని నాయకులమంతా కలిసి మాట్లాడుతామన్నారు. సూర్యాపేట పట్టణం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో అనేక విద్యాసంస్థలు ఉన్నందున ఆ రోడ్డులో ఆకతాయిలు తిరగకుండా పోలీసు విభాగం వారు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, పట్టణ సిఐ వెంకట్, విద్యుత్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడిడ నాగుల వాసు, గునగంటి హేమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజా పక్షం/నకిరేకల్ :**గ్రామ సభలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నకిరేకల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు.1000 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రతి అర్హులైన పేద కుటుంబానికి అందజేస్తామని వెల్లడించారు.కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.15 కోట్ల నిధులతో సీసీ రోడ్లు,డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత,మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర రావు,మున్సిపల్ కమిషనర్ ఏ. రంజిత్ కుమార్,కౌన్సిలర్లు,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర అందించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకోవడానికి మిల్లులకు వచ్చిన రైతులకు మిల్లర్లు మద్దతు ధర కల్పించాలని లేనట్లయితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోని పలు రైస్ మిల్లులను ఆయన పరిశీలించి మిల్లర్లతో మాట్లాడారు. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా మద్దతు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. పచ్చగింజ, తాలు పేరుతో ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యుద్ధం వద్దంటూ శాంతి ముద్దంటూ 4న ప్రజాసంఘాల శాంతి ర్యాలీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇజ్రాయిల్, అమెరికా కలిసి ఇరాన్‌పై జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపి శాంతి చర్చలు కొనసాగించాలని డిమాండ్‌తో ఈనెల 4న పట్టణంలో అన్ని రాజకీయల, కుల, ప్రజా, సామాజికవేత్తలు కలిసి శాంతి ర్యాలి నిర్వహిస్తున్నట్లు ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బీసం రామయ్య, డాక్టర్ జాడి రాజు, కస్తూరి ప్రభాకర్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్యలు అన్నారు. గురువారం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యుద్ధం ద్వారా ఆ మూడు దేశాలే కాకుండా యావత్ ప్రపంచం మొత్తం అనేక సమస్యలతో అల్లాడుతుందని, ఇలాగే యుద్ధం కొనసాగితే ఇతర దేశాల ప్రజలు అనేక సమస్యల వలలో చిక్కుకోవడం జరుగుతుందన్నారు. 4న పట్టణంలో నిర్వహించే శాంతి ర్యాలిలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సామాజిక నాయకురాలు ఉదయ, కిరణ్మయి, దశరదనాయక్, రవినాయక్, కందుకూరి సుదర్శన్‌రావు, హరికృష్ణ, షోయబ్, నాగేశ్వర్ రావు, మురళియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు సరిత విచారణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ శివారులోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు అర్ధాకలితో ఉన్నారని ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర బాలల పరిరక్షణ కమీషన్ సభ్యులు గోగుల సరిత విచారణ జరిపారు. డివిజన్‌లోని విద్యాసంస్థలను రాష్ట్ర బాలల పరిరక్షణ కమీషన్ సభ్యులు సరిత తనిఖీ చేశారు. శ్రీనివాస్ నగర్‌లోని దామరచర్ల బీసీ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలను మోకాళ్లపై నిలబెట్టడం, భోజనం విషయంలో ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు పత్రికల్లో రావడం, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కమీషన్ సభ్యులు ఆకస్మికంగా వచ్చారు. తొలుత వాడపల్లి జడ్పీహై స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని మెనూ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పట్టణంలోని ఈదులగూడ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో డిజిటల్ బోధనను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడగగా బాగుందన్నారు. కౌన్సిలర్ పి.శ్రీనివాస్ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు లాలునాయక్ కృషి చేస్తున్నారని ప్రజావిరాళాలతో తాగనీటి సౌకర్యం కల్పించారని అన్నారు. బీజేవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ పాఠశాలకు వచ్చిన సరుకులు పిల్లలతో మోయించారని కమీషన్ సభ్యులకు ఫిర్యాదు చేయగా ఇలాంటి సంఘటనలు జరగకూడదని ఆమె అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ చింతా కృష్ణ, దామరచర్ల ఐసీడీఎస్ పీఓ ఎన్.చంద్రకళ, ఎంఈవో ధర్మానాయక్ ఉన్నారు.



## అర్హులకు సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం లక్ష్యంగా ప్రజా పాలప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ వార్డు సభలు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ శ్రీనగర్ కాలనీ పార్క్‌లో నిర్వహించిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ వార్డ్ సభలో మేయర్ పాల్గొని ప్రసంగించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## సర్వాయి పాపన్నగౌడ్ 316వ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/మునగాల:** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, గౌడ కులస్తుల వెన్నంటే ఉండి ఆరాధ్యదేవుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 316వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని చెర్వుగట్టు శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు నారగాని వెంకన్న పెద్దగౌడ్, మామిడి శ్రీనివాస్‌గౌడ్, మండవ శ్రీనుగౌడ్, మండవ శ్రీనివాస్‌గౌడ్, గుండు నాగేశ్వరరావు, అమరగాని శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండ



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గారకుంట తండాలో గత కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుగులోతు నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు గుగులోతు కృష్ణ, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్పంచులు నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఇఎంటి డే దినోత్సవ సెలబ్రేషన్స్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఈఎంటి దినోత్సవ పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి 108 కార్యాలయంలో యాదాద్రి జిల్లా 108 ఇన్చార్జి ధూపాటి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విధుల్లో వాళ్ళు సేవలు అందిస్తున్నందుకు పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు సంతోషంతో సంతోషంగా వున్నారన్నారు. ఈ వేడుకల్లో ఈఎంటిలు విశ్వం, రవికుమార్, బీరకాయల మహేష్, గోపగాని మహేష్, అంబేద్కర్, వెంకటేష్, విజయ్, చిన్న కుమార్, రూపేష్ ఆలందర్ తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల పంట సాగుతో మంచి ఆదాయం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కూరగాయల పంటల సాగుతో రైతులకు మంచి ఆదాయం చేకూరుతుందని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డి.నరేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డిపల్లి లోని కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్ కులాలకు చెందిన రైతుల ఆర్థిక స్థితిగతులను, కూరగాయల సాగులో ఆధునిక సాంకేతికతలను పరిచయం చేయడం లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కూరగాయల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎ ంపిక, నర్సరీ నిర్వహణ, సమగ్ర పోషఖ నిర్వహణ, నీటి నిర్వాహణ, సమగ్ర పోషక నిర్వహణ, వ్యాధి నిర్వాహణ పద్దతులపై విశదీకరించినట్లు తెలిపారు. అదనంగా పంట కోత తర్వాత చేపట్టాల్సిన జాగ్రత్తలు, గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకింగ్, నిల్వ విధానాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం, ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడి, ఆదాయాన్ని మరింతగా పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సిబ్బంది, ఉపేందర్, ఆరు మండలాలకు చెందిన 15 మంది రైతులు పాల్గొన్నారు.

## ఇంటలిజెన్స్ పుల్లీ కప్యూటర్ చెస్ట్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీ లోని అంగడిపేటలో డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పుల్లీ కంప్యూటర్ చెస్ట్ ఎక్స్‌రే మిషన్‌ను గురువారం మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ శ్రీను , 5వ వార్డు కౌన్సిలర్ కొంర్రెడ్డి మధు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణి చక్రవర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రధానంగా బిసిజి టీకా చేయించుకోవడం ,రోగులకు దూరంగా ఉండటం ,మంచి గాలి వెలుతూరు ఉండేలా చూసుకోవడం తోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం అత్యవసరమన్నారు. కౌన్సిలర్స్ జెల్ల ధనమ్మ ,కొంర్రెడ్డి మధు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కోసం రోగులు డాక్టర్ల సూచనలను తప్పకుండా పాటించి మందులను సకాలంలో వాడుకోవాలని అన్నారు. క్షయ నివారణ కోసం అంగడిపేటలో ఏర్పాటు చేసిన డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పుల్లీ కంప్యూటర్ చెస్ట్ ఎక్స్‌రే మిషన్‌ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో చండూరు పిహెచ్‌సి వైద్యులు మాస రాజు , యూనిట్ సూపర్వైజర్ సైదులు , అనిల్ కుమార్ , సాజిద్ ,అలెర్ట్ ఇండియా ఎన్జీవో నాయక్ లెనిన్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మూసీ ప్రక్షాళన మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం మూసి ప్రక్షాళన మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల పట్టణం లోని అరిబండి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూసి ప్రక్షాళన అంటే హైద్రాబాద్ వరకే కాదని, మూసి చివరి వరకు మరమ్మతులు జరగాలన్నారు. మూసిలో పేరుకుపోయిన ఇసుక మేటను తొలగించాలని, మూసి కాలువలో సిసి, చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం పండించిన వరి ధాన్యంపై రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, మిల్లర్ల దోపిడిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు కె.నగేష్, ప్రకాశ్, వెంకటరెడ్డి, సైదులు, హుస్సేన్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, వద్యా నాయక్ పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ఆరోగ్యం

**ప్రజాపక్షం/చివ్వేంల :** దైవ చింతనతోనే మానసిక ఆరోగ్యం కలుగుతుందని ప్రజలందరూ తమతమ ఇష్టదైవాలను పూజిస్తూ జీవనం కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మి నాయక్‌తండ పరిధిలోని గుడితండలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ చంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవం, పాండ్యతండలో చాంద్ లాల్ పండుగ మహోత్సవం గిరిజన సాంప్రదాయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవుడి గుడి అభివృద్ధికి నిధులను పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ నుండి ప్రభుత్వం తరపున కోటి రూపాయలు మంజూరి చేయించి సహాయ సహకారాలు అందిస్తానని పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ కర్ణాకర్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.





## స్కూల్ బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని కొత్తగుండ్లపల్లి గ్రామంలో గురువారం సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కంబాల సాయితేజ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకుని, స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ యాదవ్, పాఠశాల ఎస్ఎంసి చైర్పర్సన్ కంబాల నవనీత, హెడ్ మాస్టర్ వెంకన్న, ఉపాధ్యాయురాలు వాణి పాల్గొన్నారు.

## గుర్రాల ఫౌండేషన్ మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్ హోటల్ వద్ద హన్మాన్ జయంతి సందర్భంగా గుర్రాల ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రాల సొంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులు మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనేక సేవ కార్యక్రమంలో గుర్రాల ఫౌండేషన్ ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/భువనగిరి :** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ పెరుమాండ్ల హనుమాన్ దేవాలయం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా కమిషనరేట్ ఎస్పీ అక్షాంశ్ యాదవ్ పూజలు నిర్వహించి కాషాయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంగరంగ వైభవంగా భువనగిరి పురవీధుల గుండా రామనామ స్మరణతో హనుమంతునీ జయ జయకారలతో ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ వాయిస్ జర్నలిస్ట్ నవత ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సూచికలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపల్ పట్టణంలో నూతనంగా నిర్మాణమైన ప్రధాన రహదారిపై ప్రధాన కూడళ్లలో అతివేగంగా వాహనాలు నడపడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి అన్నారు. మున్సిపల్ పట్టణంలో ఉన్న ప్రధాన కూడళ్ల దగ్గర తక్షణమే సూచిక బోర్డులు ,రోడ్డు దాటే దగ్గర క్రాసింగ్ గీతలు ,లైటింగ్ తో కూడిన ప్లాస్టిక్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించి ప్రజా శ్రేయస్సు దృష్ట్యా తగు చర్యలు తీసుకోని పక్షంలో బారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## గ్రంథాలయ భూమిని కాపాడాలని వినతిపత్రం

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట గ్రంథాలయంకు ఆనుకొని ఉన్న గ్రంథాలయం భూమిని ఇతరులు ఆక్రమించుకొని శాశ్వత కట్టడాలు నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని అది గ్రంథాలయానికి సంబంధించిన భూమి అని గ్రంథాలయ ఉద్యోగి కట్కూరి నరసింహ గురువారం గ్రామసభలో గ్రామ కార్యదర్శి సైదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ నూతన భవనం నిర్మించిన అనంతరం ప్రహరీ గోడ, మూత్రశాలల నిర్మాణం కోసం ప్రయత్నించిన నిధులు లేకపోవడంతో అలాగే పెండింగ్లో ఉందని, అలాంటి స్థలంను కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ఎలాంటి అనుమతి ఇవ్వకుండా గ్రంథాలయ భూమిని కాపాడాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

## బందయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మోలుగురి నర్సయ్య గౌడ్(బందయ్య) మరణం పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంతాపం వ్యక్తం చేశారు. శనివారం బందయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ముందుగా వచ్చి కలవలేకపోయానని తెలిపారు. బందయ్య మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి నేషనల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్వీటి

**ప్రజాపక్షం/దేవరకొండ;** నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎస్బిఐ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ స్థాయి ఎన్నికలు మార్చి 28న ఢిల్లీ గురుగ్రామ్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ సర్కిల్కు చెందిన దేవరకొండ ప్రాంత వాసి ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు ఎన్విటి ని నేషనల్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఎస్బిఐ దేవరకొండ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది గురువారం ఎన్విటిని ఘనంగా సత్కరించారు.



## సంఘబంధం కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మండలంలోని సర్వేపల్లి గ్రామంలో సంఘబంధ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సర్వేపల్లి గ్రామంలో సంఘబంధ కార్యాలయం నిర్మాణం పూర్తి తీసుకొని ప్రారంభించినట్లు తెలిపారు. మురిపిరాల, మోదుగుంట, సింగారం, కాల్వపెల్లి గ్రామాలలో సంఘ బంధ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. మురిపిరాల, మోదుగుంట, సింగారం, సర్వేపల్లి, రాయిపెల్లి గ్రామాలలో సిసి రోడ్లను ప్రారంభించారు. సర్వేపల్లి, ఉప్పలపహాడ్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. సర్వేపల్లిలో నిర్వహించిన హనుమాన్



ర్యాలీలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, ఎంపీడీవో రాములు నాయక్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దసాని సిద్ధులు గౌడ్ పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్



**ప్రజాపక్షం/చండూరుః** బహుజన వీరుడు సర్ధర్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని గురువారం చండూరులో గౌడ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరు పట్టణంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం , పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్ధర్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నకిరెకంటి భిక్షమయ్య , వడ్డెపల్లి గోపాల్ , మోగుదాల శేఖర్ , బొల్లెపల్లి రాజు, దశరథ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గురువారం మోత్కుర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, వెంకన్న, ఐలయ్య, రామచంద్రు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 316వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చామకూరి అంజిగౌడ్, మహేష్గౌడ్, అనంతు ఉమేష్గౌడ్, వీరబాబుగౌడ్, అనంతు నాగరాజుగౌడ్, అనంతు మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట** : సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బావాండ్లపల్లి బాలరాజు, రామన్నపేట మండల అధ్యక్షులు కూమారు మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు



మునికుంట్ల లెనిన్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బైరు రమేష్, పబ్బు స్వామి, అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్, బాలగోని మల్లయ్య, బైరు శంకరయ్య, గంగాపురం యాదయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ ఇందిరాగాంధీ సెంటర్లో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్,కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్,లింగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం పాపన్న గౌడ్ 317వ వర్ధంతి సందర్భంగా మండలంలోని రత్నాపూరం గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని శ్రీనివాసగౌడ్, పాల సైదులు, బుడిగ నవీన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి** ః గురువారం మండల కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటనారాయణ గౌడ్, వెంకన్న గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## మీ సేవకు ఈనెల 3 నుంచి 5 వరకు సేవలకు అంతరాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ః** సర్వర్ నిర్వహణ పనుల నేపధ్యంలో మీ సేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 3 సాయంత్రం 5 గంటల నుంచి 5వ తారీకు ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు, సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల అప్గ్రేడ్, సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నారని వివరించారు. ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, వెబ్పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవన్నారు. ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచించారు. నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించడంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంతమైన, అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయోగపడుతుందని తెలిపారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** కోదాడ నియోజకవర్గంలో నిర్వహించిన గ్రామవార్డు సభలలో ఉన్న ఫ్లెక్సీలలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఫోటో లేకపోవడం విచారకరమైన విషయమని, ఇది దళితులను అవమానించడమేనని సామాజిక కార్యకర్త రాయిరాల సుమన్ అన్నారు. పొద్దున్న లేస్తే మేము దళిత పక్షపాతి అని మొత్తుకునే కాంగ్రెస్ నాయకులు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. మీ పార్టీనే స్వయంగా ఎస్సి రిజర్వేషన్లో మా ర్కెట్ కమిటి చైర్మన్గా చేసి, ఇప్పుడు ఇలా ఎందుకు అవమానిస్తే ఎలా ఈ మాత్రం దానికి ఎందుకు పదవి ఇవ్వడం మా పదవులు మీకు అలంకారాలు, మాకు అవమానాలా, ఎన్నిసార్లు ఎంతకాలం ఇలా అవమానిస్తూనే ఉంటారు. సూర్యాపేట మార్కెట్ చైర్మ న్ ప్రొటోకాల్ ప్రకారం గ్రామ సభ ఫ్లెక్సిలో వేస్తే కోదాడ మార్కెట్ చైర్మన్ ఫోటో ఎందుకు పెట్టలేదని, ఎందుకు కుల వివక్ష అని, ప్రోటోకాల్ పాటించని వారికి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.

## భూకబ్జాలు, అవినీతిలో కాంగ్రెస్ పాలన దారి తప్పింది

ప్రజాపక్షం/గరిడేపల్లి: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం క్షీణించి భూకబ్జాలు అవినీతితో కాంగ్రెస్ పాలన పూర్తిగా దారి తప్పిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఘాటుగా విమర్శించారు. గురువారం మడంల కేంద్రమైన గరిడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్రంలో భూకబ్జాలు, అక్రమ మైనింగ్ విఫరీతంగా పెరిగాయని అరోపించారు. అసెంబ్లీలో ఈ అంశాలపై ప్రశ్నించే ప్రతిపక్ష సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమని అన్నారు. నాలుగు దశాబ్దాలుగాపార్టీకి సేవలందించిన సీనియర్ నాయకుడు జీవన్రెడ్డి అవమానానికి గురికావడం కాంగ్రెస్లో నెలకొన్న అంతర్గత కలహాలకు నిదర్శనమని అన్నారు. అసలు కాంగ్రెస్ నాయకులను పక్కనపెట్టి ఇతర పార్టీల వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణనాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే



**ప్రజాపక్షం/మోతె :** రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ హన్మంతరావు అన్నారు. గురువారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి కె యాదగిరి, డిఏఓ మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్ ప్రసాద్, యంపిడిఓ తిప్పని ఆంజనేయులు, డిటి పుష్ప, గ్రామ సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చివ్వెంల :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. గురువారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేష్, హౌసింగ్ ఏఈ ప్రేమలత, మెడికల్ ఆఫీసర్ మణికంత, గ్రామ సర్పంచ్ నగేష్, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నరసింహ చారి, వార్డు సభ్యులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దయాకర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు అన్నారు. గురువారం మండలంలోని గుంజలూరు గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ మానస, గ్రామ సభ ఇంచార్జి జిపిఓ కల్పన, ఉపసర్పంచ్ దొనకొండ పావని, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మంచిగా అమలవుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మేలుచేస్తుందని అడ్డగూడూరు మండలం అభివృద్ధిలో మందుంచానని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు మంజూరు చేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, ఉపసర్పంచ్ కత్తుల నరేష్, అధికారులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేర్చి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని అనాజీపురం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ సభ నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వీరబోయిన సోమయ్య, ఉపసర్పంచ్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గజ్జల సైది రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను నిర్వహించారు. మండల పరిధిలోని మరిపడిగ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క అర్హునికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజాప్రభుత్వం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని 48వ వార్డులో కోట మైసమ్మ గుడి వద్ద జరిగిన ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ఆర్‌పి మంత్రాల పద్మ, జవాన్ కొండేటి వెంకన్న, వార్డు అధికారి చిట్టిపాక సువర్ణ, కాంగ్రెస్ నాయకులు వీర్ల వాసు, పోలా నిరంజన్, వీరేందర్, చైతన్య, భరత్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో పలు శాఖల అధికారులతో పాటు సర్పంచ్ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస రెడ్డి, తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, మరియానంద స్కూల్, అంజలి స్కూల్, వెంకటరమణ థియేటర్ లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని డియుఎఫ్ఐడిసి నిధుల కింద 15 కోట్లు, నగరాభివృద్ధి పథకం కింద 15 కోట్ల రూపాయలతో చేపట్టబోతున్న పనులను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నర్సింహరావు, డిప్యూటి డిఎంహెచ్‌వో మాధవకుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ యాకుబ్‌పాషా,వైద్యాధికారి నాగిని, విద్యుత్ ఎఇ సృజన, వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం హుజూర్‌నగర్ మున్సిపాలిటి లోని 28 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మున్సిపల్ కమిషన్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఆర్‌ఐ సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మికులకు న్యాయం జరగాలి**

**ప్రజాపక్షం/మునగాల:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులకు ప్రజాపాలన, ప్రగతిప్రణాళికలో వారికి న్యాయం జరగాలని భవన నిర్మాణ జిల్లా కమిటి సభ్యులు కోలా ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని తడ్వాయి గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కార్మికులకు ఉపయోగపడని సిఎస్‌సి హెల్త్ టెస్టర్ విధానాన్ని తక్షణమే రద్దు ఏయాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేసి కార్మికులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఆయన వెంట భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, సీసీ కెమెరాలు ఉంటే నేరాలు చేయాలన్న ఆలోచన రాకుండా ఉంటుందని మోటకొండూరు ఎస్సై డి.అశోక్ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని తేర్యాలలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి నివేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిపిఓ మహేష్, టిఎ మంగమ్మ, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ బాజ మోహన్, వార్డు సభ్యులు శ్రీను పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం పరిధిలోన గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించారు. పారిశుద్యం, ఆరోగ్య భద్రత, భూ వివాదాల పరిష్కారం, మహిళా సంక్షేమం, రైతుల సంక్షేమం, విద్యా, యువత అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలపై దృష్టిపెడతానని, దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ సహకారంతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపిడివో లక్ష్మి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపిస్తామని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు గురువారం మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీలలోని సర్పంచ్‌లు వివిధ శాఖల అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున, మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఇంచార్జీ ఎంపిడివో సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, మరియానంద స్కూల్, అంజలి స్కూల్, వెంకటరమణ థియేటర్ లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని డియుఎఫ్ఐడిసి నిధుల కింద రూ.15కోట్లు, నగరాభివృద్ధి పథకం కింద రూ.15కోట్లతో చేపడుతున్న పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు, డిప్యూటి డిఎంహెచ్‌ఓ మాధవ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి, మేనేజర్ యాకూబ్ పాషా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామ పంచాయితీలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ సుందరి రామారావు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకన్న, పంచాయితీ కార్యదర్శి గీత, ఉప సర్పంచ్ పొడపంగి స్వాతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామన్నపేట గ్రామ పంచాయతీలో గ్రామసభని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ.రాములు, విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు, సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలో విజయవంతంగా నిర్వహించారు. బీబీనగర్ పట్టణ కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఇమ్రాన్ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి యువకులు మోటార్ వాహన లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ గోలి నరసింహ రెడ్డి పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/వలిగొండ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం ప్రాణాలిక 99 ప్రణాళికలో భాగంగా వలిగొండ పట్టణ కేంద్రంలో ముందుగా జాతీయ గీతాలాపనలతో సభను ప్రారంభించారు. సభకు సభాధ్యక్షుడుగా స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి, మండల తాసిల్దార్ దశరథ్ నాయక్, స్థానిక ఎస్ఐ యుగంధర్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని ఎంపీడీవో ఇందిర వివిధ గ్రామాల సర్పంచులు అన్నారు. అందులో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఇందిరా, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరై గ్రామ ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల వ్యాప్తంగా గురువారం జరిగిన గ్రామసభల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్న సమస్యల గోడును వినిపించారు. మండల పరిషత్ అధికారి ఆర్ భాస్కర్ శివారెడ్డి గూడెం గ్రామసభలో పాల్గొని ప్రజా పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని శాఖల వారిగా అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. పిలాయిపల్లి గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిణి సి.రమణి పాల్గొన్నారు. శివారెడ్డి గూడెం, జూలూరు పెద్దగూడెం దంతూరు సర్పంచులు బొక్క మల్లారెడ్డి, కాసుల అంజయ్య, ఫకీరులత నర్సిరెడ్డి, గోరకంటి సువర్ణ రవీందర్, ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఆర్డీవో శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహమ్మదాబాద్, కోతులాపురం గ్రామాలలో సంబంధిత అధికారులు పాల్గొని గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని గ్రామ సభల ద్వారా గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ముత్యాల అంజయ్య, కురుమిద్దె వినోద శ్రీనివాస్, ఉప సర్పంచులు పల్లె మల్లారెడ్డి, మల్లెపల్లి నిర్మల, పొట్ట నరసింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యనారాయణ, డిఎల్‌పిఓ పార్థసారధి, ఎంపిడిఓ ఇస్సాక్ అహ్మద్, తహశీల్దార్ వాజిద్‌అలీ, రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ పత్తిపాక రమాదేవి, వార్డు మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం చెరుకుపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ సభను పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈసభకు ప్రత్యేకాధికారిగా విచ్చేసిన తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ , మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రణాళికలో భాగంగా గురువారం కట్టకొమ్ముతండ గ్రామంలో సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండునాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అవగాహన చర్యలు గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని వేగంగా పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని ఈ 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా ప్రభుత్వం పథకాలుపై దృష్టి పెడతారని దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ సహకారంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లతీఫ్, పంచాయతీసెక్రటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ లక్ష్మి గోవింద్, వార్డు సభ్యులు సాగర్, రాజ్‌కుమార్, స్వాలి, సుజాత, వెంకటేష్, తండా పెద్దలు జేత్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‹ప్రజా పాలన› కార్యక్రమం గురువారం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,చైర్పర్సన్ మానస స్వర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ అశోక్ రెడ్డి, చైర్పర్సన్ మానస స్వర్ణ దృష్టికి తీసుకువచ్చారు.4వార్డు ప్రజలు ముఖ్యంగా కోతులు,కుక్కల సమస్యలు,డ్రైనేజీ లోపాలు,రోడ్ల దుస్థితి వంటి అంశాలతో పాటు వైట్ రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ,పర్యావరణ ఇంజనీర్ బాలాజీ,వార్డు ఆఫీసర్ రమేష్,రాజేశ్వరి,రక్కం శైలేందర్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రజా పాలప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కే విజయ కుమారి అన్నారు.గురువారం మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రభుత్వ ఆదేశానుసారం ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలునిర్వహించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేంద్ర కుమార్,ఎస్ఐ కే నరేష్,విద్యుత్ ఏఈ బాలు నాయక్,ఉపసర్పంచ్ అనుముల నాగమణి,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.గురువారం వడ్డేపల్లి,చిట్టెం పహాడ్,లింగోటం, గౌరారం, తుంగపాడు,తిరుమలగిరి,పసునూర్ తదితర గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామాల్లోని సమస్యలను గ్రామ సభల ద్వారా ప్రణాళికాబద్ధంగా గుర్తించి పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో చేయాల్సిన 10 ప్రధాన అంశాలను ప్రజలకు అవగాహన కల్పించారు. మండల తహశీల్దార్ బి శ్రీకాంత్, కుంచమర్తి గ్రామంలో గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయితీల్లో జరిగిన గ్రామ సభల్లో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ నిర్వహించారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో నిర్వహించిన గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ స్థానిక డిప్యూటీ తాసిల్దార్ నాగమణి, ఎస్ఐ వీరశేఖర్ హాజరై పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ,వార్డు మెంబర్లు పసుపులేటి కృష్ణ,సత్రశాల వెంకటయ్య,రహీం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ ఆడెపు రాఘవులు కోరారు గురువారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో గ్రామ సభ జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవడానికి గ్రామ సభలు దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మిరియాల సంపత్ కుమార్, కార్యదర్శి స్వాతి, ఉపసర్పంచ్ యానాల సరిత ఉన్నారు.

**ప్రజాపక్షం/చండూరుః** ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయితీలో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. చండూరు మండలంలోని 19 గ్రామ పంచాయితీలలో గురువారం ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో గ్రామ సభలను నిర్వహించారు. బంగారిగడ్డ గ్రామంలో సర్పంచ్ బోయపల్లి సునీత అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామ సభకు ఆర్డీవో శ్రీదేవి, ఎంపిడిఓ యాదగిరి సిఐ ఆదిరెడ్డి హాజరైయ్యారు.

ప్రజాపక్షం/చండూరుః ప్రజా పాలనలో ప్రజలు భాగస్వాములు కావాలని , అర్హాత ఉన్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపాలిటీలో ప్రత్యేక వార్డు సభలను నిర్వహించారు. మున్సిపాలిటీలోని శీలా అనసూయ శంకర్ రావు గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ శ్రీదేవి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ పట్టణంలో పందుల బెడదను పూర్తిగా నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మల్లేశం , సిఐ ఆదిరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు ధశరథ , వార్డు కౌన్సిలర్లు తేలుకుంట్ల రమాదేవి చంద్రశేఖర్ పాల్గొన్నారు.









## ఉద్యమకారుల హామీలను వెంటనే నెరవేర్చాలి

**ప్రజాపక్షం/నకిరేకల్** : 1969 తొలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం మేనిఫేస్టో ప్రకారం ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పోతుల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు.నకిరేకల్ నియోజకవర్గకేంద్రంలోని శకుంతల ఫంక్షన్ హాల్లో గురువారం 1969 తొలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1969 ఉద్యమకారులకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక సహాయము, ఇతర సహాయములు చేస్తామని ప్రభుత్వ పరంగా గతంలో తమకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల మండల అధ్యక్షుడు కొత్తపల్లి ఏసయ్య,నాయకులు జటంగి రామచంద్రయ్య,అలుగుబెల్లి జోగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానికి ఆదర్శ ప్రాయుడు హనుమంతుడు



**ప్రజాపక్షం/దేవరకొండ**; అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికి ప్రతీకగా ప్రతి హృదయంలో వెలుగొందే భగవాన్ శ్రీ హనుమాన్ ధర్మానికి ఆదర్శప్రాయుడని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని శివాలయం నుండి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు రాంసింగ్, కౌన్సిలర్లు సాయిచంద్రగౌడ్, శ్రీకన్య, అడ్వకేట్ ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం : ఇద్దరికి గాయాలు

**ప్రజాపక్షం/మర్రిగూడ** : మండలంలోని కొండారు సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.వివరాల ప్రకారం, కొండారు గ్రామానికి చెందిన దండుగుల కృష్ణ తన యూనికార్న్ బైక్ (టీజీ05డీ2279)పై యరగండపల్లి నుండి మర్రిగూడ వైపు వెళ్తుండగా, చెరస్తా వద్దకు చేరుకున్నాడు.అదే సమయంలో ఎదురుగా వస్తున్న గడ్డిలోడ్‌తో ఉన్న ట్రాక్టర్(టీజీ07ఏ8058)ను డ్రైవర్ అతివేగంగా,నిర్లక్ష్యంగా నడపడంతో కృష్ణ ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది.ఈప్రమాదంలో కృష్ణకు తీవ్ర గాయాలు కాగా,అతనితో పాటు ఉన్న రామ్‌కు కూడా గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానేఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## శిష్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని చైతన్యనగర్‌లో గల శిష్య పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే, వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీషలు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్, వార్షిక దినోత్సవాన్ని విద్యార్థులు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక, విద్యా, వైజ్ఞానిక కార్యక్రమాల గురించి, బతుకమ్మ, సంక్రాంతి, సైన్స్ డే, మాథ్స్ డేలో ప్రతిభ చాటిన విద్యార్థులను వారు అభినందించారు. గుడ్ బిహేవియర్, స్పోక్ ఇంగ్లీష్, బెస్ట్ ర్యాంకర్లకు వారు మెమెంటోలు, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ మందును కొనుగోలు చేయొద్దు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ గడ్డి మందును ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు కొనుగోలు చేయవద్దని ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు పురుగుమందుల దుకాణాలను ఆయన పరిశీలించి దుకాణాల్లో ఎరువులు, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించగా సీతారామాంజనేయ మార్కెటింగ్ కంపెనీలో 20లీటర్ల పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ మందు నిల్వలో ఉన్నట్లు గుర్తించి వెంటనే ఆ మందుపై స్టాప్ సేల్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇట్టి నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ గడ్డి మందును ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసిన సంబంధిత డీలర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/రామన్నపేట** : శిథిలావస్థకు చేరి ప్రమాదపు అంచుల్లో ఉన్న రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు కేటాయించి నూతన భవనం నిర్మించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా ఆదాని సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో అక్రమ పనులను నిలిపివేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం అందించారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. రామన్నపేట అంబుజా అదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పవద్దని ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా ముక్త కంఠంగా వ్యతిరేకించిగా ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా బారీ యంత్రాలతో అడ్డదారిలో పనులు చేస్తున్నారని, ఆ పనులను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, మండల కమిటి సభ్యులు, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గౌరిగే సోములు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో వంటావార్పు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్తు ఆఫీసు ముందు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి, కన్వీనర్ సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు యజమాన్యం స్పందించి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్సిబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, మిగిలి పోయిన అన్మాండ్ కార్మికులు సొసైటీ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలని, పిసు రేటు కార్మికులు ప్రవేట్ కలెక్షన్ ఏజెంట్లు, ప్రైవేట్ మీటర్ రీడర్లు, పిఏఏ, ఎస్పీఎం కార్మికులు, హమాలీలు కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని అలాగే 2026 పి ఆర్ సి కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీలోపు స్పందించకుంటే 8వ తేదీ నుండి కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1104, 327, టిఆర్‌వీఎస్, బిసి అసోసియేషన్, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి శీలంకోటి రాజు, భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్, చౌటుప్పల్ డివిజన్ కన్వీనర్ పవన్, కో చైర్మన్ మల్లేష్, కో చైర్మన్ ఎడ్ల వెంకటేశు, కో కన్వీనర్ విష్ణు, సాగిన రమేష్, దాతరపు భాస్కర్, వైస్ చైర్మన్ బొట్ల నర్సింగరావు, బండ రవి, కోశాధికారి హేమలత, మహిళ ప్రతినిధి మహేశ్వరి, అనిత, కార్యనిర్వాహక కార్యదర్శి అమరేందర్ పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పూజలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మండలంలోనీ పర్యటనలో తపాసుపల్లి రిజర్వాయర్ ద్వారా ఆత్మకూరు చెరువును నీటి తో నింపిన సందర్భంగా, మండల కేంద్రంలోని వీర్ల చెరువు వద్ద గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.



## ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని చాడలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిడి, టిబి స్క్రీనింగ్ క్యాంపు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, డాక్టర్ విజయ్, హరికలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బి.పి, షుగర్, క్యాన్సర్, టిబి, రక్త పరీక్షలు చేసి 130 మందికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి భువనేశ్వర్, వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, సైదులు, నటిష్, జ్యోతి, సుభాషిని, అరుణ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఆశా కార్యకర్తలు రమ, మంజు, జానమ్మ, గౌతమి, గ్రామ అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## నియోజకవర్గ సాధన కోసం వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ఆహ్వానం

**ప్రజాపక్షం/రామన్నపేట** : నియోజకవర్గ సాధన కోసం శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే వాల్ పోస్టర్ ఆవిష్కరణకు కమిటీ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సాధన కోసం మద్దతు ఇచ్చే ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, యువతీయువకులు, విద్యార్థులు, వ్యాపారులు, పత్రికా విలేకరులు, సకలజనులు పాల్గొని వాల్ పోస్టర్ ఆవిష్కరణను విజయవంతం చేసి మన రామన్నపేట నియోజకవర్గ సాధనకు ముందుకు పోవుటకు, తగు కార్యక్రమాలకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## వేముల వీరేశంను కలిసిన ఏవిఎం రాష్ట్ర స్థాయి క్రీడాకారులు



**ప్రజాపక్షం/నకిరేకల్** : ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో ఏవిఎం పాఠశాలకు చెందిన రాష్ట్ర స్థాయి క్రీడాకారులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకం అందించాలని విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రయివేటు వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల శంకర్ గౌడ్,పిఈటి ఉపేందర్ పాల్గొన్నారు.

## న్యూవిజన్‌కు రాష్ట్రస్థాయి ర్యాంకు



**ప్రజాపక్షం/నకిరేకల్** :వేద అకాడమీ (తెలంగాణ,ఆంధ్రప్రదేశ్) అద్దంకి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ కాంపిటిషన్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని న్యూ విజన్ పాఠశాల ప్రిన్సిపాల్ బి.అశోక్ కుమార్ తెలిపారు.ఆర్.శర(9వ తరగతి) స్టేట్ ఫస్ట్ ర్యాంకు,టి.సహ(8వ తరగతి),టి.భవ్యశ్రీ(6వ తరగతి),ఎం.రోహిత్ చంద్ర (4వ తరగతి),జె.కార్తిక్ (5వ తరగతి) ర్యాంకులు సాధించిన విద్యార్థులను వేద అకాడమీ వారిచే లెనెవో లాప్టాప్, రూ.16 వేలు క్యాష్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు.